నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగుళాంబ గద్వాల
వనపర్తి

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023

JOGULAMBA GADWAL
WANAPARTHY

పేజీలు : 8
PAGES





బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును అలంపూర్, గద్వాల ఎమ్మెల్యేలు కోడెదూడ విజయుడు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

8



## జూరాలకు స్వల్ప వరద

- 3,482 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 1,468 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదు
- 4.419 టీఎంసీల నీటి నిల్వ
- ఆర్డీఎస్ ఆనకట్టకు స్థిరంగా వరద
- 2,357 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో..
- టీబీ డ్యాంకు 680 క్యూసెక్కులు..

4

## సర్పంచ్ ఇంటిపై కాంగ్రెస్ నేతల దాడి

- పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడలో ఘటన

8



నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నాగులపల్లి శివారులో వర్షానికి నేలకొరిగిన వరి పంటను చూపిస్తున్న రైతు

# మిగ్‌జాం అలర్ట్

- మరో 24 గంటలు తుఫాన్ ప్రభావం
- కొన్ని చోట్ల భారీ వర్షాలకు అవకాశం
- వాతావరణ శాఖ హెచ్చరిక
- ఉమ్మడి జిల్లాలో చలిగాలుల ప్రభావం
- అప్రమత్తమైన ధాన్యం రైతులు
- చలి, ముసురుతో ప్రజల పరేషాన్

మిగ్‌జాం.. ఉమ్మడి జిల్లాపై ప్రభావం చూపిస్తోంది. ఏపీ, తమిళనాడును అతలాకుతలం చేస్తున్న ఈ తుఫాన్ ప్రభావంతో ఐదు జిల్లాల్లోనూ అక్కడక్కడా ముసురు పడుతున్నది. మరో 24 గంటల పాటు ఉండనుండడంతో ప్రజలతోపాటు రైతులూ అప్రమత్తంగా ఉండాలని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నాగర్‌కర్నూల్‌కు ఎల్లో అలర్ట్ ప్రకటించగా వనపర్తితోపాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అధికారులు సూచించారు. చలి గాలులకు చిరుజల్లులు తోడవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. వరి కోత దశలో ఉండడంతో రైతులు అప్రమత్తమయ్యారు. మార్కెట్లకు విక్రయానికి వచ్చిన ధాన్యపు రాశులపై టార్పాలిన్ కవర్లను కప్పి ఉంచారు. వంగూరు, కోడేరు, ఊట్కూరు మండలాల్లో కురిసిన వర్షంతో పంటలు దెబ్బతిన్నాయి.

*- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/వంగూరు/ఊట్కూరు/కోడేరు, డిసెంబర్ 5*

లోపలి పేజీల్లో..

పెండ్లి..
ప్రతి కుటుంబంలో మరపురాని సన్నివేశం..
అలాంటి వేడుకలను నిర్వహించేందుకు శుభగడియలు రానే వచ్చాయి.. మంగళవారం నుంచి దాదాపు ఆరునెలలపాటు మంచి ముహూర్తాలు ఉండడంతో సందడి నెలకొననున్నది. ప్రీవెడ్డింగ్.. పోస్ట్ వెడ్డింగ్.. అంటూ ఫొటో, వీడియోగ్రాఫర్లకు చేతినిండా పనిదొరకనున్నది. ఇక పురోహితులు, డెకరేషన్, క్యాటరింగ్, వాయిద్య కళాకారులకు ఫుల్ డిమాండ్ ఉండనున్నది. వధూవరుల మంగళస్నానాలకు చేసే డెకరేషన్స్ చిన్నసైజ్ పెండ్లి వేడుకలను తలపించనున్నాయి. ఈవెంట్ మేనేజర్లు పూలను హైదరాబాద్, బెంగళూరు నగరాల నుంచి పెద్ద ఎత్తున తెప్పించుకుంటున్నారు.

- నేటి నుంచి ముహూర్తాలు
- ఆరు నెలలపాటు ఇక వెడ్డింగ్ సీజనే..
- పెండ్లి బాజా నుంచి ఫొటో షూట్ వరకు సందడే సందడి
- డెకరేషన్, క్యాటరింగ్, వాయిద్య బృందం, ఫొటో, వీడియో గ్రాఫర్లకు ఫుల్ డిమాండ్

## పెండ్లి సందడి



సెంటర్ స్ప్రెడ్‌లో..